# మెట్రో తెలుగు డైలీ

హైదరాబాద్, గురువారం 10-10-2024 పేజీలు :4 వెల,రూ : 2.00







## ఆదివాసి సంఘాలతో

# సీఎం భేటీ



- -మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చొరవ
- -సీఎంకు తమ సమస్యలు చెప్పుకున్న ప్రతినిధులు
- -దీపావళి లోపు సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం
- -సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్, మెట్రో తెలంగాణవాణి డైలీ:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆదివాసి సంఘాలు భేటీ అయ్యాయి. జూబ్లీహిల్స్ లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం భేటీ అయిన పలు సంఘాల ప్రతినిధులు..తమ ప్రాంత సమస్యలను సీఎం కి వివరించారు. జైనూరు ఘటన దరిమిలా ఆదివాసులు, మైనారిటీ వర్గాల మధ్య సఖ్యత కుదుర్చేందుకు ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇరు వర్గాలతో ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపారు. దీనికి కొనసాగింపుగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చొరవ తీసుకొని ఆదివాసి సంఘాలను తోడ్కొని సీఎం రేవంత్ రెడ్డి తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తమ సమస్యలను ఆదిలాబాద్ ఆదివాసి సంఘాల ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ వినతి పత్రాలు అంద చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. తమ భూములు, ఉద్యోగాలు తమకే దక్కేలా చూడాలని కోరారు. ఆదివాసీల సమస్యలు సావధానంగా విన్న రేవంత్ రెడ్డి..దీపావళి లోపు సచివాలయంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశానికి ఆదివాసి సంఘాలను, ముఖ్యలను ఆహ్వానిస్తామని, ఆ సమావేశంలోనే ఆదివాసీల డిమాండ్ల సాధ్యసాధ్యాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆదివాసి సంఘాలకు హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ కలెక్టర్ గా పనిచేసి అక్కడి సమస్య పట్ల పూర్తి అవగాహన ఉన్న దివ్య దేవరాజన్ ను అక్కడికి పంపించి చేపట్టాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించెందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నందున ప్రభుత్వానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసి సంఘాల ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, సమస్యను పరిష్కరించే దిశలో చూపి సీఎంతో సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణకు ఆదివాసీ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.



## హరీష్ రావుది గురువింద నీతి

### ఫీ రియంబర్స్ మెంట్ పై మీది కపట ప్రేమ

### మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి సీతక్క ఆగ్రహం

హైదరాబాద్ , మెట్రో తెలంగాణవాణి డైలీ:

పంట రుణాల మాఫిపై మాజీ మంత్రి హరీష్ రావు గారు గురువింద కథలు చెబుతున్నారు. తమ హాయంలో అర్హులైన రైతు లందరికి రుణ మాఫీ జరిగినట్లు..కాంగ్రెస్ ఈ పది నెలల కాలంలో రుణ మాఫీని పట్టించుకోనట్లు పదే పదే అవాస్తవాలను వల్లే వేస్తూ గురువింద తన నలుపెరగదు అన్న సామెతను గుర్తు చేస్తున్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ హయంలో పంట రుణ మాఫీని అబాసు పాలు చేసారు. 2018 నుంచి 2023 వరకు అంటే ఐదేండ్లలో లక్ష లోపు పంట రుణాలను ఆర్దిక మంత్రిగా వెలగబెట్టిన మీరు ఐదు విడతల్లో అరకొరగా రుణ మాఫి చేసారు. మీ లెక్కల ప్రకారమే 21.35 లక్షల మంది రైతులకు రుణ మాఫీ కోసం రూ. 11,910 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. అది కూడా విడతల వారిగా చెల్లించడంతో..వడ్డీకే సర్దుబాటు అయ్యింది. దీంతో రైతులు రుణ విముక్తులు కాలేదు. కాని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒకే పంట కాలంలో ఏకంగా 18 వేల కోట్ల రుణాలను ఏకకాలంలో మాఫి చేసి 23 లక్షల మంది రైతులను రుణ విముక్తిల్ని చేసి వారి గుండెల మీద భారాన్ని దించింది. మిగిలిన పంట రుణాలను మాఫి చేస్తామనే నమ్మకంతో రైతులు నిశ్చింతంగా ఉన్నారు. మీరు ఐదేండ్లలో చేయలేని పనిని.. మేము కేవలం 27 రోజుల్లోనే చేసి చూపించాం. అది రైతుల పట్ల మా కమిట్మెంట్. మీరు తెచ్చిన అప్పులకు వడ్డీలు కలిపి తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సగటున రోజుకు రూ. 207 కోట్లు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అయినప్పటికీ ఆర్దిక క్రమశిక్షణతో, సుపరిపాలనతో మీ పదేల్ల పాపాన్ని కడిగి అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. ఆర్దిక వెసులుబాటును బట్టి రుణ మాఫీపై నిజాయితితో పనిచేస్తున్నాం. సాంకేతిక, ఇతరాత్ర సమస్యలతో రుణ మాఫీ కాని రైతుల కోసం పటిష్టమైన ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి అర్హత గల ప్రతి కుటుంబానికి రుణ మాఫీని వర్తింప చేసే చర్యలు తీసుకుంటున్నాం. అయినా మీ అవాస్తవాలు ఆగడం లేదు.ఇక పంట బోనస్ విషయంలోనూ ఇదే వైఖరిని మీరు కొనసాగిస్తున్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో పాలకుర్తి నియోజక వర్గం కొడకండ్ల సభలో నాటి సీఎం కేసీఆర్ గారు సన్న వడ్లకు కనీస మద్దతు మీద బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత రెండేల్లు అధికారంలో ఉన్నా..సన్న వడ్లకు నయా పైసా బోనస్ ఇవ్వలేదు. బోనస్ కాదు కదా కనీస మద్దతు ధర అందలేదు. తాలు తరుగు పేరుతో కోతలు పెట్టి రైతులను నిండా ముంచారు. అయినా మీరు పట్టించుకోలేదు. అప్పుడు బోనస్ మాటిచ్చి వంచించిన పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ లోనే మీరు పంట బోనస్ గురించి ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది. 10 నెలలుగా ఫీ రియంబర్స్మెంట్ చేయలేదని మీరు విద్యార్థుల మీద కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారు.

## తక్షణమే రంగంలోకి దిగండి

హైదరాబాద్:
మెట్రో తెలంగాణవాణి డైలీ:



తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై బిహార్, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అనుసరించిన విధానాలను అధికారులు వివరించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం తమ వద్ద లేనందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బీసీ కమిషన్ ఛైర్మన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రణాళిక విభాగాన్ని అందుకు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీ కమిషన్‌కు.. రాష్ట్ర ప్రణాళిక విభాగానికి సమన్వయకర్తగా ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. 60 రోజుల్లోనే సామాజిక, ఆర్థిక సర్వే పూర్తి చేయాలని డిసెంబరు 9లోపే నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లొచ్చని సీఎం అన్నారు...సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, ముఖ్యమంత్రి కార్యదర్శులు మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్బి పనితీరు ప్రశంసనీయం

### అధికారులు , సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలి: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

రాచకొండ, మెట్రో తెలంగాణవాణి డైలీ:

రాచకొండ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి విధి నిర్వహణ సులభతరమయ్యేలా టాబ్లెట్లు, డెస్క్ టాప్ కంప్యూటర్ల వంటి సాంకేతిక పరికరాలు అందజేసిన కమీషనర్‌రాచకొండ సిపి శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు రాచకొండ స్పెషల్ బ్రాంచ్ అధికారులు మరియు సిబ్బందితో నేరేడ్మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ గారు మాట్లాడుతూ.. రాచకొండ స్పెషల్ బ్రాంచ్ విభాగం అద్భుతంగా పని చేస్తోందని, వివిధ విభాగాల క్షేత్రస్థాయి సిబ్బందికి మరియు వివిధ పోలీస్ విభాగాలకు అవసరమైన తోడ్పాటు అందిస్తూ నేరశాతం తగ్గింపునకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. పాస్ పోర్ట్ వెరిఫికేషన్, జాబ్ వెరిఫికేషన్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్స్ వంటి అనుమతుల జారీలో సమర్థవంతంగా మరియు వేగవంతంగా పని చేస్తోందని పేర్కొన్నారు. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అయ్యేందుకు అవసరమైన సాంకేతిక తోడ్పాటు అందించే ఉద్దేశంతో ఈరోజు స్పెషల్ బ్రాంచ్ జోన్ల అధికారులు మరియు వివిధ విభాగాల సిబ్బందికి ట్యాబ్లెట్లు, లాప్ టాప్ లు, ప్రింటర్లు, స్కానర్లు, హార్డ్ డిస్కుల వంటి అత్యాధునిక సాంకేతిక పరికరాలను అందజేశారు. స్పెషల్ బ్రాంచ్ అధికారులు మరియు సిబ్బంది ఇక మీదట మరింత సమర్థవంతంగా పనిచేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎస్బి కరుణాకర్, ఏసీపి శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు అశోక్, మన్మోహన్, స్వామి, వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మకు

### పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

విజయవాడ ,మెట్రో తెలంగాణవాణి డైలీ:

: దుర్గామాతా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మకు ఏపీ సీఎం చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతి మాత అవతారంలో దర్శనమిచ్చారు.ఆలయానికి వచ్చిన చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేష్, సతీమణి బ్రహ్మణి, మనువడికి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన చంద్రబాబుకు ఆలయాధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే సుజనా చౌదరి, అధికారులు పాల్గొన్నారు.చెడును జయించడమే కాదు మంచిని ప్రోత్సహించి భవిష్యత్‌లో రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించమని అమ్మవారిని ప్రార్థించినట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ఆ ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాల్లో పవిత్రతను కాపాడుకోవాలి, ఆధ్యాత్మిక స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఏడురోజుల వరకు ఆలయానికి ఆరులక్షల మంది భక్తులు దర్శించుకున్నారని వెల్లడించారు. ఉత్సవాల ఏర్పాట్లను పాలకమండలిని అభినందించారు. అమ్మవారి దయవల్ల రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు పడ్డాయని అన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాలు, ప్రార్థనా స్థలాల్లో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### ఏకసభ్య కమిషన్ నివేదిక వచ్చాకే

## నూతన నోటిఫికేషన్లు



- కమిషన్ రిపోర్ట్ సమర్పణకు గడువు 60 రోజులు
- 60 రోజుల్లో బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే పూర్తి చేయాలి...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

హైదరాబాద్: మెట్రో తెలంగాణవాణి డైలీ:

సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు ఏక సభ్య కమిషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమిషన్ నివేదిక సమర్పించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించిన అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై తమకు అందిన వినతులు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరు, హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశించారు. ఎస్సీ జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎస్‌ను అందజేశారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు, కులాల రీగ్రూపింగ్‌కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏక సభ్య కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

www.epaper.metrotelugu.com
www.metrotelugu.com

# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ




-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
-ఘనంగా బతుకమ్మ సంబరాలు

కరీంనగర్ బ్యూరో, మెట్రో తెలంగాణడైలీ:
–
తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం సాయంత్రం మహాత్మా జ్యోతిబా పూలె మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా అధికారులు, సిబ్బంది తాము రూపొందించిన బతుకమ్మల్ని ఒకచోట చేర్చి ఆట, పాటలతో సందడి చేశారు. అనంతరం మహిళలతో కలిసి జిల్లా కలెక్టర్ బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు. పూలనే పూజించి దేవతలుగాకొలుస్తున్న ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు. అనంతరం బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దిన శాఖలకు బహుమతులు ప్రదానం చేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెప్మా, నగరపాలక సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, రెవిన్యూ శాఖ, సిపిఓ, జెడ్పి సహా పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు,అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, టీఎన్జీవో నాయకులు, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.






## ఉత్తమ విద్యార్థులకు సన్మానం.

**హరిహర పుత్ర ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం.**

రామగుండం: మెట్రో తెలంగాణడైలీ:
రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం యువజన సంఘం మహిళా సంఘం ఆధ్వర్యంలో,హరిహర పుత్ర ఇన్ఫ్రా డెవలపర్స్ సహకారం తో లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో పద్మశాలి ప్రతిభ పురస్కార్ 2024 అవార్డు ప్రధాన ఉత్సవం సంఘం అధ్యక్షులు చిప్ప రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా నాయకులు హాజరై పద్మశాలి సేవా సంఘం సభ్యత్వంలో ,సామాజిక సేవా కార్యక్రమంలో ఎప్పుడూ ముందుంటుందని కుల సంఘ సభ్యులను ఆదుకోవడంలో కూడా ముందుంటుందని రాష్ట్ర నాయకులు రామ్మూర్తి కొనియాడారు. అలాగే 2024 సంవత్సరంలో ఈ ప్రాంతంలో పదవ తరగతి ఇంటర్ డిగ్రీ ఇతర గ్రూపుల్లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులతో సత్కరించారు. హరిహరపుత్ర ఇన్ఫ్రాస్ డెవలపర్స్ ఆధ్వర్యంలో ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చిప్ప రాజేష్ ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీ నరసయ్య కోశాధికారి సంపత్ కార్పొరేటర్ మహిళా సంఘం అధ్యక్షురాలు కొలిపాక సుజాత అందే సదానందం, హరిహర ఇన్ఫ్రా సిఇఒ పోరండ్ల ప్రవీణ్ కుమార్, నూతి తిరుపతి పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



రాజపేట
మెట్రో తెలంగాణడైలీ: 09(తెలంగాణ వాణి విలేకరి) యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో ని దూది వెంకటాపురం గ్రామంలో దుర్గామాత వద్ద అన్న దాన కార్యక్రమం లో ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజక వర్గ మండల నాయకులు గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మీ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు

**చిలుక వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**

కోరుట్ల మెట్రో తెలంగాణడైలీ: కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో



శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా బుధవారం చిలుక వాహనంపై అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ఇందులో భాగంగా ముందుగా ధనధాన్యాల వృద్ధి కోసమై పండ్లతో అమ్మవారికి అభిషేకం శ్రీసూక్త లక్ష్మీహోమం సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవం సందర్భంగా మహిళలు స్వామివారికి మంగళహారులతో స్వాగతం పలికారు అనంతరం ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ శరన్నవరాత్రోత్సవాలకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా ముందుగా స్వామివారికి ధనధాన్యాల వృద్ధి కోసమై పండ్లతో అభిషేకాలు శ్రీ సూక్త లక్ష్మీ హోమం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బురుగు రామస్వామి సుభద్ర దంపతులతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తీ మధుసూదనా చారి శ్రీపెరంబుదురి శ్రీనివాస్ సముద్రాల శ్రీరామాచార్యులు అభిరామాచార్యులు శ్రీకాంతాచార్యులు ఎలిశెట్టి భూమారెడ్డి చౌటుకురి అంజయ్య ముత్యాల గంగాధర్ వెంకటేశ్వర్ రావు ఇల్లేందుల వెంకట్రాములు కోటగిరి మహేశ్ నవీన్ నల్ల గంగాధర్ నర్సయ్య శ్రీనివాస్ కిరణ్ రమేష్ నారాయణ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళతాం పీఏసీ చైర్మన్

హైదరాబాద్ /శేరిలింగంపల్లి
అక్టోబర్ 09
(తెలంగాణ వాణి విలేఖరి )



శేరిలింగంపల్లి డివిజన్ లో రూ 1 కోటి 95 25 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కలిసి ప్రారంభించారు మౌలిక సదుపాయాల కల్పన కోసం మొదటగా పాపి రెడ్డి నగర్ నుండి జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ వరకు రూ 63 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే లింకు రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం రెండవ నిర్మాణ పనులకు గుల్మోహర్ పార్క్ నుండి నల్లగండ్ల ఫ్లై ఓవర్ వెళ్లే మార్గంలో రిజెంట్ పార్క్ ప్రక్కన రూ 15.00 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ 17 25 లక్షల అంచనా వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం మూడవ నిర్మాణ పనులకు సెంట్రల్ పార్క్ ఫేస్ 1 లో రూ 50లక్షల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నాలుగోవ పనులకు సెంట్రల్ పార్క్ ఫేస్ 2 లో రూ 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూశేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని వారు తెలిపారు అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎమ్మెల్యే గార్లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ సంభంధిత అధికారులు పోలీస్ అధికారులు డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్ ప్రధానకార్యదర్శి రవీందర్ గౌడ్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న-

## బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సంగారెడ్డిమెట్రో తెలంగాణడైలీ:
సదాశివపేట:09అక్టోబర్(తెలంగాణ వాణి)



సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో సదాశివపేట మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో మునుముందు ప్రజలకు సంపూర్ణమైన స్వేచ్ఛ స్వాతంత్రాలతో కూడిన అభివృద్ధి జరుగుతుందని సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఆడపడుచులకు మరియు పట్టణ ప్రజలకు బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు తెలియజేస్తూ అభివృద్ధికి సంపూర్ణంగా కలిసికట్టుగా నిలబడతామని తెలియజేశారు. ఈ యొక్క బతుకమ్మ సంబరాల్లో సదాశివపేట మున్సిపల్ సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ ప్రముఖులు మరియు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ కు నివాళులర్పించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



కోరుట్ల టౌన్మెట్రో తెలంగాణడైలీ:
కోరుట్ల పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ గంద్ర రాజ నర్సింగరావు 8వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ తో పాటు పుప్పల ప్రభాకర్,ఎంబెరి నాగభూషణ్,రాజేష్,గెల్లే గంగాధర్,బొమ్మ రాజేశం తదితరులు పాల్గొన్నారు..

## ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు



డిండి అక్టోబర్ 9మెట్రో తెలంగాణడైలీ:
డిండి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అక్టోబర్ 4 నుంచి అంతర్గత మిషన్ భగీరథ శాఖ నుండి నిర్వహిస్తున్న గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. శిక్షణ పూర్తి పూర్తి చేసుకున్న గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డి ఈఈఎంబి నగేష్ ఏ ఈ ఈ ధనుంజయ్ జూనియర్ అసిస్టెంట్ ఎంబి (ఇంట్ర ) శ్రీనివాసులు గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభించిన విప్ అడ్లూరి



ధర్మారం మెట్రో తెలంగాణడైలీ:
ధర్మారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవం చేసిన ధర్మపురి శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనంతరం షాప్ ఓనర్ సాయికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రూప్ల నాయక్, శైలేందర్ రెడ్డి, పాలకుర్తి రాజేశం గౌడ్, చింతల జగన్మోహన్ రెడ్డి, పాలకుర్తి సాయి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన పిల్లలకు ఆర్థిక సహాయం అందజేత.



రామగుండం: అక్టోబర్ 09మెట్రో తెలంగాణడైలీ:
రామగుండం మండల్ పాముల పేట గ్రామలో లో నిరుపేద మహిళ స్వర్గీయ ఇందారపు సునీత అనారోగ్య తో మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ తెలియజేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంబంధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం 5000/–బీ రూపాయల అందజేశారు . రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్ మాట్లాడుతూ వారి పిల్లలకు ధైర్యం చెబుతూ పిల్లల చదువు విషయంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఎల్లవేళలా అండగా ఉంటారని ఏవైనా ఇబ్బందులు తలెత్తుతే మమ్మల్ని సంప్రదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్, డివిజన్ అధ్యక్షులు బొద్దుల శంకర్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి వెంకట్,బింగి రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



మెదక్ / టేక్మాల్ / అక్టోబర్ 09
మెట్రో తెలంగాణడైలీ:
బులెరా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పౌరసరపరల శాఖ అధికారి ఆర్ఐ సాయి శ్రీకాంత్ తెలిపారు. కథనం ప్రకారం బుధవారం టేక్మాల్ పోలీస్ రెగ్యులర్ తనిఖీ లో భాగంగా బొడ్మాట్ పల్లి శివారులోని 161 జాతీయ రహదారిపై ఉదయం 5 గంటలకు తనిఖీ చేయగా హైదరాబాద్ నుండి మహారాష్ట్రకు వెళ్తున్న %ూ 09 ఖజ% 1260 నంబరు గల బులెరా వాహనంలో 35 క్వింటల్లా పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని బులెరా వాహనాన్ని సీజ్ చేసి టేక్మాల్ పోలీస్ స్టేషన్లో ఉంచమన్నారు. పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని పాపన్నపేట్ వెంకటేశ్వర రైస్ మిల్లులో భద్రపరిచినట్లు ఆర్ఐ సాయి శ్రీకాంత్ తెలిపారు. అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల లో అధికారుల అవినీతి

**కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్.**




కరీంనగర్ బ్యూరో ,మెట్రో తెలంగాణడైలీ:
ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల లో అధికారులు కోట్ల రూపాయలు అవినీతి జరిగింది అని కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ బుధవారం కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ బిఆర్ఎస్ పార్టీ 37వ డివిజన్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. చల్ల హరిశంకర్ మాట్లాడారు...నగర పాలక సంస్థ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలనియామకాల లో కార్మికుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసిన కొందరు అవినీతి అధికారుల పై విచారణ జరిపించాలని. చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు.నగర పాలక సంస్థలో వంద కోట్లు అవినీతి జరిగిందని.కార్మికుల వేతనాల్లో అధికారులు చేతివాటం చూపించారు.నగర పాలక సంస్థ అప్పుల ఊబిలో కూరుకు పోయే పరిస్థితి నెలకొంది అన్నారు.బతుకమ్మ పండుగ కోసం ఏర్పాట్లు కూడా చేపట్టని పరిస్థితి నెలకొందని ఆరోపించారు.నగర పాలక సంస్థలో జరిగిన అవినీతి పై కేంద్ర మంత్రి బండి... రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతి అధికారులపై విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు.మున్సిపల్ ఔట్ సోర్సింగ్ నియామకాల్లో అవినీతి జరిగిందని ధ్వజమెత్తారు.2020లో 1323 మంది ఉన్న ఔట్ సోర్సింగ్ కార్మికులు... 2024వరకు 15 వందల పై చిలుకుకు చేరుకుంది అని వెల్లడించారు.నాలుగున్నర సంవత్సరాల్లో అదనంగా మరో 196 మందిని నియమించారు అని పేర్కొన్నారు. నియామకాల కోసం ఎలాంటి నోటిఫికేషన్... ఇంటర్వ్యూలు నిర్వహించకుండా... ఒక్కో పోస్టుకు 2 నుంచి 3 లక్షలు అధికారులు వాసులు చేశారని ఆరోపించారు. మున్సిపల్ లో ఔట్ సోర్సింగ్ నియామకాలను 2016లో వారధికి అప్పగించారు అన్నారు.మున్సిపల్ రిక్రూట్మెంట్ కు అనుగుణంగా మున్సిపల్ కమిషనర్... వారధికి లేఖ రాయాలి అని వెల్లడించారు.ఔట్ సోర్సింగ్ కార్మికులను నియమించేది... వారికి జీతాలు ఇచ్చేది వారధినే తెలిపారు.మున్సిపల్ అధికారులు నియమనిబంధనలను తుంగలో తొక్కారు అని సుమారు 5 కోట్లు వసూలు చేసి... ఇష్టారీతిన నియామకాలు చేపట్టిన వారిపై విచారణ చేపట్టి ఎవరి డబ్బులు వారికి ఇప్పించాలి డిమాండ్ చేశారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో జరిగిన అవినీతి పై విచారణ చేపట్టాలి అన్నారు. కేంద్ర మంత్రి బండి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నియామకాల్లోనే కాదు కార్మికులకిచ్చే వేతనాల్లో కూడా అధికారులు చేతివాటం చూపించారు అని విమర్శించారు.గైర్హాజరైన కార్మీకులకు వేతనాలు చెల్లించి.తర్వాత వసూళ్ళు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. వేతనాల పేరుతో నగరపాలక సంస్థకు చెందిన 15 కోట్ల రూపాయలు అధికారులు నొక్కేశారు అని వెల్లడించారు.మున్సిపల్ లో వందకోట్ల అవినీతి జరిగింది అని నగర పాలక సంస్థ అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొంది అని పేర్కొన్నారు.రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.నగరం మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై అధికారులను అవినీతి వెలికి తీసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటాలు చేస్తాయని స్పష్టం చేశారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు రద్దు చేసి ఇబ్బంది పెట్టద్దన్నారు. ఇండ్ల పట్టాలు రాణి వర్కింగ్, ఇండిపెండెంట్, జర్నలిస్టులకు పూర్తిగా వివరాలు సేకరించి అందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. అందరి జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో పట్టాలు పంపిణీ చేసి వారికి సకల వసతులు చేయాలని ఇండ్ల నిర్మాణం చేపట్టి వారిని ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, కుల్ దీప్, షౌకత్ , ప్రధాన కార్యదర్శి గంగాధర చెందు, అరె రవి గౌడ్, చేతి చెంద్రశేఖర్, జెల్లోజీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బస్ స్టేషన్ లో ఘనంగా బతుకమ్మ పండగ సంబరాలు

## ఆర్ ఎం ఓ, డిప్యూటీ ఆర్ఎంవో.



కరీంనగర్ బ్యూరో
మెట్రో తెలంగాణడైలీ:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ రిజియన్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్ స్టేషన్ ఘనంగా బతుకమ్మ పండగ సంబరాలు నిర్వహించిన ఆర్ఎంవో, డిప్యూటీ ఆర్ఎంఓ సిబ్బందితో కలిసి వేడుకలు నిర్వహించారు. బుధవారం కరీంనగర్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ లో ఘనంగా బతుకమ్మ పండగ సంబరాలు జరిగాయి. సిబ్బందితో కలిసి బతుకమ్మ పండగ వేడుకలు నిర్వహించారు. ఆటపాటలతో అలరించారు. ఆర్ ఎం ఓ మాట్లాడారు. తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా పువ్వులను పూజించే పండగ బతుకమ్మ అని పేర్కొన్నారు. మహిళలంతా నిష్టతో ఈ వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. డిపోల వారీగా బతుకమ్మ వేడుకలు జరగాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారని వెల్లడించారు. మహిళలకు ఇబ్బంది కలగకుండా అడిషనల్ గా బస్సులు వేశామని అన్నారు .వీటిని సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. ఈ బతుకమ్మ వేడుకలు అందరూ శుభప్రదంగా నిర్వహించుకోవాలని కోరారు. అందరికీ దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎన్ సుచిత్ర, 1 డిపో మేనేజర్ ఐ .విజయ మాధురి, 2 డిపో ట్రాఫిక్ ఇంచార్జ్ విజయలక్ష్మి, సుజాత, లక్ష్మి, కవిత, దివ్య, అనిత, శారద, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎస్ భూపతిరెడ్డి, బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సురేష్, ఏం

# సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి

## భారీగా ర్యాలీ ఆర్డీవోకు వినతిపత్రం



కోరుట్ల మెట్రో తెలంగాణడైలీ:

కోరుట్ల పట్టణంలోని బుధవారం సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉదయం శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి కార్గిల్ చౌక్ లోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అదేవిధంగా కోరుట్ల కొత్త బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ప్రతి హిందూవు సనాతన హిందూ ధర్మానికి కట్టుబడి ఉండాలని అంబేద్కర్



సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆర్డీవో కు సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం సమర్పించారు.సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు కొరకు తలపెట్టిన ఈ భారీ ర్యాలీ లో హిందూ బంధువులు సనాతన ధర్మ పరిరక్షకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన శ్రీశ్రీశ్రీ సద్గురు మహదేవ్ స్వామీజీ,శ్రీశ్రీశ్రీ విశ్వకృత స్వామీజీ, శ్రీశ్రీశ్రీ జగదీశ్వరానందగిరి స్వామీజీలు మాట్లాడుతూ హైందవ సంప్రదాయాలు హిందూ దేవాలయాలను హిందువులకు అప్పచెప్పాలని దేవాలయాలలో నుండి డబ్బులు హిందువులకే చెందాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది అని సనాతన హైందవ ధర్మం పాటించడం ప్రతి హిందువు ధర్మమని అందుకే మన సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన కర్తవ్యం మన అందరి పైన ఉంది అని కోరుట్ల పట్టణ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు అన్నారు.ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ పిండం గణేష్,అలేఖ్య మురళి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ,టీటీడీ హిందూ ప్రజా ప్రచారకర్త మేంబర్ మంచాల జగన్,కోరుట్ల పట్టణ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ జనసేన జిల్లా సీనియర్ నాయకులు ఉడ్నాల రామారావు, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు కొండబత్తిని అమర్నాథ్,హిందూ వాహిని రాష్ట్ర సభ్యులు గట్ల ప్రకాష్, హిందూ వాహిని కోరుట్ల పట్టణం అధ్యక్షుడు బాల మహేష్,హిందూ వాహిని జిల్లా యువ వాహిని కోణార్పు గణేష్,బీజేపీ టౌన్ అధ్యక్షుడు బింగి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి చిట్యాల నవీన్,సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్, బిజెపి జిల్లా సభ్యులు సుధవేణి మహేష్,జనసేన పార్టీ సభ్యులు సాయి కృష్ణ, అనిల్,అభినవ్, విజయ్,సురేష్,శశి,జగదీష్,సంపత్,సురేష్,హిందూ సంఘాల నాయకులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## జండాగల్లి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



కోరుట్ల , మెట్రో తెలంగాణడైలీ:

కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్డులో గల జెండా గల్లి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఇందులో భాగంగా వార్డులోని మహిళలు ఒక్కచోట కలిసి బతుకమ్మను వివిధ రకాల పూలతో అలంకరించి సాంప్రదాయ పద్ధతిలో కోలాటాలాడుతూ అందరినీ ఆకట్టుకున్నారు..

## పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి.



## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

సిరిసిల్ల అక్టోబర్ 09 మెట్రో తెలంగాణడైలీ:

పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు.బుధవారం సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని బతుకమ్మ ఘాట్ వద్ద అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆడపడుచుల ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కుటుంబ సమేతంగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడురు ...ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో , వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు,ఆర్.ఐ లు మరియు ఎస్.ఐ లు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి .

మెదక్/ నర్సాపూర్: అక్టోబర్09 మెట్రో తెలంగాణడైలీ:

కొల్చారం మండలం కోనాపూర్ లో దసరా పండగను పురస్కరించుకుని కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగ సునితారెడ్డి మాట్లాడుతూ క్రీడలు మనసిక శారీరకోల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోప్రసాద్, మాయిని శ్రీకాంత్ వీరేందర్ ఇంద్రసేనారెడ్డి మధు,నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్,శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# రుణాల పంపిణీలో లక్ష్య సాధనకు కృషి చేయాలి

## జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ ల్ల



నిజామబాద్, అక్టోబర్ 09 :(మెట్రో తెలంగాణడైలీ:

ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ మొదటి త్రైమాసిక సమావేశం జరిగింది. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. రూ 2640 కోట్లు పంట రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా, రూ. 1011.95 కోట్లు పంపిణీ చేసి 38.33 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, గడువు పూర్తయ్యేలోపు రైతులకు విరివిగా ఆర్థిక చేయూతను అందించి పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు అందరూ చొరవ చూపాలన్నారు. రబీలో రూ.1762.74 కోట్ల రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్ లో రూ. 2437 కోట్ల రుణాలకు గాను రూ. 1801.72 కోట్లు పంపిణీ చేసి 73.94 లక్ష్యాన్ని సాధించారని, రబీ సీజన్లో రూ.1625.20 కోట్లకు గాను రూ.1545.65 కోట్లు పంపిణీ చేసి 95.11 శాతం లక్ష్య సాధన జరిగిందని తెలిపారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, శత శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ది పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఏజీఎం పృథ్వీ, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి కి ప్రత్యేక పూజలు చేసిన బాన్సువాడ ఎమ్మెల్యే



కామారెడ్డి, అక్టోబర్09,మెట్రో తెలంగాణడైలీ:

బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా సతి సమేతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులుఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి పల్లకిసేవలో పాల్గొన్నారు.ఈ పూజ కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి దంపతులు, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ఆర్డివో, మున్సిపల్ చైర్మన్



ఎల్లారెడ్డి అక్టోబర్ 9 తమెట్రో తెలంగాణడైలీ:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ శివారులోని 1406 సర్వే నెంబర్ లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బుధవారం ఆర్డీవో మన్నే ప్రభాకర్,, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ లు పరిశీలించారు. త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఇందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశించడంతో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, అధికారులతో కలిసి డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నీటి సౌకర్యం, విద్యుత్తు సరఫరా, రోడ్లు తదితర పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వానర సేన దుర్గామాత వద్ద పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఏసిఎస్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్

ఎల్లారెడ్డి అతెలంగాణడైలీ:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఏడో వార్డులోని వానర సేన దుర్గామాత వద్ద మంగళవారం పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్తమల ప్రశాంత్ గౌడ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు అమ్మవారు సరస్వతి మాత రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వగా.. పంతులు జంగం సిద్దు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ పూజా కార్యక్రమంలో మత్తమాల ప్రశాంత్ గౌడ్ కూడా పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో కాలనీలో అమ్మవారిన మండపం ఏర్పాటు చేసి పూజించడం అభినందనీయమని, దుర్గామాత కరుణాకటాక్షాలు కాలనీవాసులపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు



www.epaper.metrotelugu.com
www.metrotelugu.com



## ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో హైమాస్ లైట్లకు మరమ్మత్తులు

**మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్**

ఎల్లారెడ్డి అక్టోబర్ 9 మెట్రో తెలంగాణడైలీ:

ఎల్లారెడ్డి పట్టణంలోని ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్ ,గాంధీ చౌక్ ,డైలీ మార్కెట్ ,మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లకు మరమ్మతులు చేయించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు . తాను పదవి చేపట్టినఐదు రోజుల్లోనే హైమాస్లైట్లకు పరిశీలించి వాటికి మరమ్మతులు చేయించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్లు నీలకంఠం,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ,విద్యాసాగర్ ,తిరుపతి ,పోచయ్య తదితరులున్నారు మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రాం రెడ్డి లను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కౌన్సిలర్లతో కలిసి సన్మానించారు మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ను కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు కౌన్సిలర్లు నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, విద్యాసాగర్, తిరుపతి, పోచయ్య తదితరులున్నారు

## బీజేపీ సభ్యత్వ నమోదు

లక్షెట్టిపేట అక్టోబర్
మెట్రో తెలంగాణడైలీ:



లక్షెట్టిపేట: పట్టణంలోని అంగడి బజార్ లో స్థానిక నాయకులతో కలిసి బీజేపి సభ్యత్వ నమోదు ను బుధవారం బీజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి షాపులలో అందరికీ సభ్యత్వం చేశారు.ఈ సందర్భంగా బీజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ..... బిజెపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరమళ్ళ హరి గోపాలరావు, పట్టణ ఇన్చార్జి మోట పలుకుల తిరుపతి, రమేష్ జైన్, గుండా ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామ వెంకటరమణ, సాయి సచిన్, మోటపలుకుల సతీష్, ఉపాధ్యక్షులు ఎండి వెంకటేష్, కోమాకుల రవి, మోర్చా అధ్యక్షులు పాంచాల రమేష్, శంకర్, బుద్ధి సిద్ధార్థ, భూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

## మండపంలో అక్షరాభ్యాసం



## అన్నదానం విజయవంతం

**-పుస్తకాలు, పెన్నులు చిన్నారులకు పంపిణీ**

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

రామకృష్ణాపూర్,, మెట్రో తెలంగాణడైలీ:

రామకృష్ణాపూర్ పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 13వ వార్డు రామాలయం జై విజయ దుర్గ భవాని మండపంలో బుధవారం ఏడవ రోజు జ్ఞాన సరస్వతి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మహాదేవ శర్మ మంత్ర ఉచ్ఛరణతో మండపంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి దొంతమల్ల లావణ్య శ్యామ్ దంపతులు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అలాగే పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఆ దంపతులు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కాలనీలోని మహిళలు, యువతులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. మహిళలందరూ ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ చేతపట్టి డీజే బతుకమ్మ పాటలతో కాలనీలో మహిళలందరూ నృత్యాలతో సందడి వాతావరణం లో ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లేళ్ల అశోక్, దొంతమల్ల రమేష్, శ్యామ్ కుమార్,వనపర్తి ప్రవీణ్, పొన్న సాయికుమార్, కోలా లక్ష్మి, వేల్పుల పోచమ్మ, దొంతమల్ల ఉషారాణి, వనపర్తి ప్రశాంతి, ఈరవేణి స్వరూప, పిల్లి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## “బోథ్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు “

బోథ్ , మెట్రో తెలంగాణడైలీ:

బోథ్ పట్టణం లోని మాజీ వార్డ్ మెంబెర్ లక్ష్మి భూమన్న ఇంటి ఆవరణలో బతుకమ్మ సంబురా వేడుకలకు మాజీ సర్పంచ్ గొర్ల రాజు యాదవ్ ను ఆహ్వానించి శాలువాతో సత్కారించడం జరిగింది ఇ సందర్భంగా అయన మాట్లాడుతూ బోత్ పట్టణ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో బతుకమ్మ సిదించాలి అని అయన అన్నారు. సందర్భంగా బతుకమ్మ ను వేడుకోవడం జరిగింది. బోథ్ లో కుల మతాలకు అతీతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ ఆబుద్,రహిమోద్దీన్ వార్డ్ మహిళలు,పలువురు పాల్గొన్నారు.



# “కేంద్ర ప్రభుత్వ పథకాలను పరిశీలించిన “

## జాతీయ గ్రామీణ మిషన్ బృందం!

బోథ్ అక్టోబర్ 09( మెట్రో తెలంగాణడైలీ:

బోథ్ మండలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పర్యవేక్షించిన జాతీయా గ్రామీణ జీవనోపాదుల మిషన్ టీం అధికారులు అయినా రఘునాథ్ నాగరాజు బుధవారం బోథ్ మండలంలోని పిప్పల్ దరి వజ్జర్ కేశవ్ కూడా గ్రామపంచాయతీలో స్థానిక మండల అధికారులతో కలిసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కోసం చేపడుతున్నటువంటి పథకాలను పరిశీలించడానికి వచ్చిన సెంట్రల్ టీం పిప్పలదరి గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం చేపట్టిన పి ఎం ఎస్ జి వై వేసిన తారు రోడ్డును కొలత తీసుకొని పరిశీలించారు. అనంతరం తిప్పలదరిలో నిర్మించిన మరుగుదొడ్లు అక్కడ జరుగుతున్న ఉపాధి హామీ పనులు పెన్షన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతర సంసద్ ఆదర్శ గ్రామీణ్ యువజన మెంబర్ అఫ్ పార్లమెంట్ దత్తత తీసుకున్న వజ్జర్ గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులు ఉపాధి హామీలు పనిచేసిన కూలీలకు వస్తున్న కూలీ డబ్బుల వివరాలు. గ్రామంలో పెన్షన్ పంపిణీ ఎలా జరుగుతుంది. పెన్షన్ డబ్బులు సక్రమంగా ఇస్తారా అని పెన్షన్ లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో వేసిన రోడ్లు గ్రామ పరిసరాల పరిశుభ్రత గ్రామంలో నాటిన చెట్లు వివరాలు గ్రామపంచాయతీ రికార్డును పరిశీలించారు. వచ్చిన నిధులు ఏ విధంగా ఖర్చు చేశారు. ఖర్చు చేసిన నిధులు సక్రమంగా అభివృద్ధి ఖర్చు చేశారా మరి గ్రామంలో జరిగిన అభివృద్ధి ఏంటిది అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేశవ్గూడ గ్రామానికి వెళ్లి ఆ గ్రామ పంచాయితీ ఆవరణంలో చెట్లు నాటకపోవడం వల్ల కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ సెక్రెటరీ పిలిచి వెంటనే ఈ ఆవరణంలో చెట్లు నాటాలని గ్రామంలో పరిసరాల పరిశుభ్ర పాటించాలని చెత్తాచెదరం లేకుండా గ్రామాన్ని మంచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. గ్రామపంచాయతీలో జరిగిన పనులను రికార్డులను పరిశీలించి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న మహిళా సంఘాలతో మాట్లాడుతూ గ్రామంలో ఎన్ని సంఘాలు ఉన్నాయి ఎన్ని సంఘాలకు బ్యాంకు రుణాలు తీసుకున్నారు తీసుకున్నారు నాలతో సంఘం గ్రూప్గా ఏదైనా యాక్టివిటీ చేస్తున్నారా లేకపోతే ఏదైనా వ్యక్తిగతంగా ఏమైనా యాక్టివిటీ చేస్తున్నారా నీ మహిళా సంఘాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. మహిళా సంఘాలు బ్యాంకు నుంచి తీసుకుంటున్నా రుణాలు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకు నుంచి అధికరణాలు తీసుకొని సంఘం సభ్యులందరికీ కచ్చితంగా అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనుల జీవితంలో మార్పు వస్తుందని అప్పుడే మీరు ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. పుస్తక నిర్వహణ సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. వారి వెంట ఉపాధి హామీ ఎడిషనల్ డి ఆర్ డి ఓ కుటుంబరావు ఈజిఎస్ ఏపీ డి కృష్ణారావు ఎంపీడీవో ధర్మాజీవన్ రెడ్డి ఉపాధి హామీ ఎపిఓ జగ్గీరావు ఐకెపి ఎపిఎం మాధవ్ సీసీ శకుంతల విజయలక్ష్మి ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు గ్రామ ప్రజలు ఐకెపి వివో ఏలు మాణిక్ రావు భాగ్యలక్ష్మి గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణాలో దసరా, దేవి నవరాత్రులకు ప్రతేక స్ధానం ఉంది

## అమ్మవారి సేవలో -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ అక్టోబర్ 09: మెట్రో తెలంగాణడైలీ:

తెలంగాణాలో దసరా, దేవి నవరాత్రులకు ప్రతేక స్థానం ఉందనీ చెడు పై సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకోవడం జరుగుతుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం నగరంలో పలు డివిజన్లో దేవి మండపం నిర్వాహకులు నిర్వహించిన అన్నదానం %డ% పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలో అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు...తెలంగాణాలో దసరా, దేవి నవరాత్రులకు ప్రతేక స్థానం ఉందన్నారు చెడు పై సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకోవడం, దసరా పండుగకు ముందు అమ్మవారి ఉత్సవాలు నిర్వహించి భక్తి శ్రద్దలతో ఒక్కో రోజు, ఒక్కో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతేకం అన్నారు... అమ్మ ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు...అనంతరం వివిధ డివిజన్లో ఏర్పాటు చేసిన అన్నదానాలలో పాల్గొని భక్తులకు ఎమ్మెల్యే వడ్డీంచడం జరిగింది...ఈ కార్యక్రమంలో అమ్మ వారి మండపం నిర్వాహకులు,భక్తులు,బీజేపీ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

